https://vijayamdaily.com
విజయం
పేజీలు :
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం / మార్చి 26 / 2023
https://vijayamdaily.com





వాడ వాడకు
# కదిలిన పువ్వాడ..
2లో..

- పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు
- తక్షణమే కాల్వలకు అంచనాలు సిద్దం చేయాలని అధికారులకు ఆదేశం
- క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారమే వాడ వాడ పువ్వాడ లక్ష్యం

- పాలేరులో పోటీ చేసేది నేనే గెలిచేది నేనేంటున్న కందాళ
- కమ్యూనిస్టులకు ఓట్లు వేసే రోజులు పోయాయంటూ సంచలన వ్యాఖ్యలు
- ఖండించిన సీపీఎం పార్టీ
- బీఆర్ఎస్,సీపీఎం పార్టీల్లో కలవరం





3లో..

'పాలేరు'లో
# దోస్తుల పంచాయతీ



(కూసుమంచి-విజయం న్యూస్)

సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులందరు కలిసిపోవాలి.. అందరు కలిసి ఐక్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో 10కి పది సీట్లు సాధించే విధంగా ప్రయత్నం చేయాలి. సీపీఎం, సీపీఐ మీటింగ్ లకు బీఆర్ఎస్, బీఆర్ఎస్ మీటింగ్ లకు సీపీఎం, సీపీఐ పార్టీలను ఆహ్వానించాలని, ఎక్కడ మనస్పర్థలు రాకుండా చూసుకోవాలని సీఎ కేసీఆర్ ఇటీవలే బీఆర్ఎస్ నేతలకు సూచించారు. బావకు(కందాళ ఉపేందర్ రెడ్డి) టిక్కెట్ వస్తే మేము చేసేందుకు సిద్దంగా ఉన్నాం.. తలపై ఎక్కించుకుని గెలిపించి తీరుతాం.. అదే మాకు టిక్కెట్ వస్తే మమ్మల్ని అదే విధంగా గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంచలన వ్యాఖ్యలు చేస్తే..పాలేరులో కొంతమంది కమ్యూనిస్టులు మేమే పోటీ చేస్తామని ప్రచారం చేసుకుంటున్నారని



సీఎం భద్రాచలం
# వచ్చాడా..?
శ్రీరామున్నే మభ్యపెట్టిన ఘనత కేసీఆర్

4లో..



- తెలంగాణ బిడ్డలను అసత్యలతో భ్రష్టు పెట్టిస్తున్న సీఎం...
- ఎనిమిదిన్నరేళ్ళు గడిచినా భద్రాచల పుణ్యక్షేత్రం హుండీలో రూ.100 వేసిన పాపాన పోలేదు.
- దళితబంధు పథకాన్ని ప్రతి నియోజకవర్గంలో 100 మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు.
- ఇప్పుడు గిరిజన బంధు ఇస్తానన్ని మాయమాటలు...
- నీళ్ళు, నిధులు, నియమాకాలన్ని కల్వకుంట్ల కుటుంబానికే
- టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీలో అధికార పార్టీ హస్తం
- బాధిత నిరుద్యోగులకు లక్ష రూపాయలు ఇవ్వాలి
- భద్రాచలం ఆత్మీయ సమ్మేళనంలో కేసీఆర్ పై నిప్పులు చెరిగిన మాజీ ఎంపీ పొంగులేటి

పంచాయతీల అభివృద్దిలో
# నెంబర్ తెలంగాణే

- జాతీయ పంచాయతీ అవార్డుల్లో 20 తెలంగాణకు రావడం గర్వకారణం
- ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- అవార్డు పొందిన సర్పంచులను సన్మానించిన మంత్రి పువ్వాడ

4లో..




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

జాతీయ పంచాయతీ అవార్డులు 20 లో రాష్ట్రానికి 19 అవార్డులు దక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు

వన్య ప్రాణులకు పరిరక్షణకు
# చర్యలు ఏవి..?

- తెలంగాణ రాష్ట్ర జంతువు మచ్చల జింక పై అధికారులకు చిన్న చూపా..?
- తరచూ వీధి కుక్కల బారిన పడి జింకలు మృతి చెందుతున్న పట్టించుకోని అధికారులు
- కంటి తుడుపు చర్యలతో అప్పటికప్పుడు చేతులు దులుపుకుంటున్న అధికారులు
- అడవులతోపాటు వన్య ప్రాణుల సంరక్షణకు నిర్లక్ష్యం వహిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది
- 10ల సంఖ్యలో వన్యప్రాణులు మృతి చెందుతున్న రక్షణ చర్యలు శూన్యం

2లో..



# వన్య ప్రాణులకు పరిరక్షణకు చర్యలు ఏవి..?



సత్తుపల్లి మార్చి 23 (విజయం న్యూస్) :

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యత ఏర్పరిచినటువంటి వన్య ప్రాణులలో తెలంగాణ రాష్ట్ర జంతువులలో ఒకటైన మచ్చల జింక పై సత్తుపల్లి ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తరుచూ వీధి కుక్కల , రోడ్డు ప్రమాదంలో, ఎండ తీవ్రత బారిన పడి మృత్యువాత పడుతున్నట్లు వన్య ప్రాణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు, అడవి సంరక్షణతో పాటు వన సంరక్షణ వన్య సమరక్షణ తరచూ మాట్లాడే అధికారులు, అది ఆచరణలో మాత్రం శూన్యం అని చెప్పొచ్చు, సత్తుపల్లి పట్టణంలో ప్రకృతి ప్రేమికులను సేద తీర్చేందుకు, వన్య ప్రాణుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన సుమారు 170 ఎకరాల సువిశాలమైన అర్బన్ పార్క్ నందు సుమారు 200 కు పైగా మచ్చల జింకలు, దుప్పులు , వివిధ రకాల జంతువులు, సత్తుపల్లి అర్బన్ పార్కు నందు ఆవాసం పొందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం, సత్తుపల్లి అర్బన్ పార్క్ ప్రకృతి ప్రేమికుల సేద తీర్చే టందుకు, పార్కు విచ్చేసిన ప్రజలను వన్యప్రాణులను చూసి ఆనందింపజేసే ందుకు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని రక్షించట ంలో ఫారెస్ట్ ఉద్యోగులు నిర్లక్ష్యం వలన 10 ల సంఖ్యలో తరచూ వీధి కుక్కల బారినపడి, రోడ్డు ప్రమాదంలో, ఫారెస్ట్ జోగుల సంరక్షణలో ఉన్న జింకలు, దుప్పిల తోపాటు కుందేలు పలు వన్య ప్రాణులు మృతి చెందుతున్న స్థానిక అధికారులు మాత్రం వాటిని రక్షించటంలో, విఫ్లమావుతున్నారు, కొన్ని నెలలు వ్యవధి లోనే పదుల సంఖ్యలో గత నెలలు వ్యవధిలో స్థానిక వేంసూర్ రోడ్డు మెట్టా ఆంజనేయ గుడి సమీపంలో రాత్రి సమయంలో కారు వేగంగా ఢీకొనడంతో జింక మృతి చెందింది, గత వారంలో కొత్తూరు సమీపాన వీధి కుక్కల బారిన పడి మరో జింక మృతి చెందింది, స్థానిక వెంగళరావు నగర్ సమీపాన వీధి కుక్కల బారిన పడి రెండు జింకలు మృతి చెందాయి, సత్తుపల్లి అర్బన్ పార్కులో ఉద్యోగుల సంరక్షణలో ఉన్నటు వంటి జింక మృతి చెందింది, ఈ వరుస సంఘ టనలతో పాటు మరికొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి, తెలంగాణ రాష్ట్ర జంతువు ఐన మచ్చల జింకలు మృతి చెందడంతో , తరచూ అర్బన్ పార్కు విచ్చేయుచున్న ప్రకృతి ప్రేమికుల తో పాటు, స్థానిక ప్రజల నుంచి ఫారెస్ట్ ఉద్యోగుల నిర్లక్ష్యంతో వలన మచ్చల జింకలు మృతి చెందుతు న్నట్లు ఉద్యోగుల తీరును చూసి స్థానిక ప్రజలు విషమయం వ్యక్తం చేస్తున్నారు, అర్బన్ పార్క్ నందు తగు రక్షణ చర్యలు చేపట్టి జింకలు కుక్కల భారీ నా పడకుండా చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచి వన్యప్రాణుల సంపదను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు, ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి అర్బన్ పార్క్ ఆవాసం పొందుతున్న జింకలతోపాటు వన్య ప్రాణుల ప్రాణాలను కాపాడాలని వేడుకుంటున్నారు.



# వాడ వాడకు కదిలిన పువ్వాడ..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ నందు శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో వేయాల్సిన రోడ్లు, సైడ్ డ్రైన్ అంశాలపై స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా పనులను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి ని ఆయన అదేశించారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదేశించారు. విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, వృద్దుల పెన్షన్లు, డ్రెయిన్లు తదితర సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కూరాకుల వలరాజ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్, డీసీసీబీ చైర్మన్ కే.నాగభూషణం, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఇఇ క్రిష్ణ లాల్, డిఈ ధరణి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, విద్యుత్ ఏడిఈ రమేష్, తహసిల్దార్ శైలజ, నాయకులు పగడాల నాగరాజ్, దెవభక్తుని కిషోర్ బాబు, అంజిరెడ్డి, కన్నం ప్రసన్న కృష్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి

# కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి..

- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి
- ప్రజాప్రతినిధులు, నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలి
- నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి
- మండలంకు సీడీపీ నుండి సింహభాగంలో అత్యధిక నిధులు ఇచ్చాం.. చేసిన అభివృద్ధిని చెప్పుకొకక పోతే వెనకబడతాం..
- ఆత్మీయ సమావేశంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)




రానున్న ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు గణేష్ గార్డెన్స్ నందు ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల్లంలోని రఘునాధపాలెం, చింతగుర్తి, గణేశ్వరం, వేపకుంట్ల, చెరువుకొమ్ము తండా, వివి పాలెం గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం దిశగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. సీయం కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ళ పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం, కొట్లాడి సాధించకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీయం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. గత తోమ్మిదేళ్ళుగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వివరించారు. ఈ క్రమంలోనే ప్రజాప్రతినిధులు, నాయకులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం ప్రతి గడపకు అందుతుందని, అది మన ప్రభుత్వమే ఇస్తుంది అన్న విషయం వారికి తెలియచెప్పాలని పేర్కొన్నారు. పార్టీ పటిష్టం కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండి రాజకీయంగా వారికి భరోసానివ్వడానికే ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు గారు దిశానిర్ధేశం, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటున్నామన్నారు. మండలం మొత్తం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ గొర్రెల పంపిణీ లాంటి తదితర స్కీములు ఎన్నో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. ఇక దళిత వర్గాలు సగర్వంగా తలెత్తుకునేలా దళిత బంధు ఇచ్చామని, విద్య, వైద్య



రంగాలకు రఘునాథపాలెం మండలం కేంద్రంగా ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యను అందిసస్తున్నామని, ఇప్పటికే మండలంలో అనేక పాఠశాలలు అభివృద్ధి చేశామని, కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించామని అన్నారు. కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందుతున్నాయని, జిల్లా కేంద్రంకు కూత వేటు దూరంలో ఉన్నామని, ఆధునిక వైద్యం అందిస్తున్నామని ఆయా సేవలు పొందిన వారిలో మన మండలం ముందుండి అని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి తన సీడీపీ ఫండ్స్ అత్యధికంగా సింహ భాగం మండలంకే వెచ్చించామని ఒకప్పుడు బురద రోడ్లు గా ఉన్నవి మొత్తం జీఎస్బీ రోడ్లు, మెటల్ రోడ్లు, సీసీ రోడ్లు, బీటీరోడ్లు వేసుకున్నమని, మండలంలో ప్రతి గ్రామానికి ఇంటర్ కనెక్షన్ ఉండేలా రోడ్లు వేసుకున్నామని, ఇటీవలే అనేక డొంకలు కూడా రోడ్లుగా మార్చుకున్న విషయం గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేకపోవడం మన వైఫల్యం క్రిందకు వస్తుందని అన్నారు. రానున్న ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం కోసం కార్యకర్తల అభిప్రాయాలు, మనోభావాలను పంచుకునేందుకే ఈ ఆత్మీయ సమ్మేళనాలను ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలకు ఇప్పటినుంచే పార్టీ శ్రేణులు సమయాత్తం కావాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికీ తెలిసేలా ఇంటింటికీ వెళ్ళి వివరించాలి. చేసిన అభివృద్ధిపై కరపత్రాలను ముద్రించుకుని పంపిణీ చేస్తూ... విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి, కమిటీలు అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. లేని పోని విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నా కొందరిని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారి కుట్రలను, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు.



# సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం:- మంత్రి పువ్వాడ

**ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని శాఖలలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు**

**దశల వారీగా అన్ని విభాగాలకు విస్తరిస్తాం:- మంత్రి అజయ్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నవారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, స్వయంగా సీపీఆర్ ప్రక్రియ ఎలా చేపట్టాలో చూపి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీవనశైలి ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు, ఆకస్మిక గుండెపోటులు పెరిగాయని, గుండెపోటుకు గురైన వారికి వెంటనే కారియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయసు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏది లేదని, మన చుట్టుప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. ఆకస్మికంగా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి, నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీలించాలని, సీపీఆర్ ఎవరికి చేయాలో మంత్రి అవగాహన కల్పించారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఆర్ దశలపై కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖచే రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# 'పాలేరు'లో దోస్తుల పంచాయతీ

**మొదటి పేజీ తరువాయి..**

కానీ కమ్యూనిస్టులకు ఓట్లు వేసే రోజులు పోయాయనీ, నేనే పోటీ చేస్తున్నా..? గెలుస్తున్నా అంటూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇది కాస్త రెండు పార్టీల మధ్య వర్గపోరును బయటపెట్టింది.. ఒక వైపు బీఆర్ఎస్ పార్టీతో సీపీఎం, సీపీఐ పార్టీలు కలిసి పనిచేయాలని సీఎం కేసీఆర్ చెబుతుంటే, మరో వైపు ఆ పార్టీ ఎమ్మెల్యే, ముఖ్యనాయకులు ఒకరిపై ఒకరు విమ్మర్శలు చేసుకుంటున్నారు. తమ్మినేని వీరభద్రం సంచలన వ్యాఖ్యలు చేసిన 24 గంటలు గడవక ముందే పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య పోరు భగ్గుమన్నట్లైంది. అయితే ఇద్దరు నేతల మధ్య మాటల తూటాలతో పాలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలో కలవరం మొదలైంది. పార్టీ సీటు సంగతేంటో కానీ ఎవరి మాట నమ్మాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది.

## పాలేరు పై కన్నేసిన సీపీఎం..అందుకే ఈ గొడవా..?

పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే వర్గాలతో సతమతమవుతుంటే పంటిలో రాయిలా కమ్యూనిస్టులు సందులో సడేమియా అన్నట్లు దూరే ప్రయత్నం చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గ శాసనసభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన కందాళ ఉపేందర్ రెడ్డి, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి చెందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గంలోనే పోటీ చేస్తానని కరఖండిగా తెల్చి చెబుతున్నారు. మరో వైపు నేను పోటీ చేసేది చేసేదే అంటూ కందాళ ఉపేందర్ రెడ్డి తెల్చి చెబుతున్న పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇప్పటి వరకు కందాళ వర్సెస్ తుమ్మల అన్నట్లుగా బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు ఉండేది.. వారి ఇరువురి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. అయితే ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీలో బీఆర్ఎస్ తో దోస్తి కావడం, సీపీఎం పార్టీ పాలేరు నియోజకవర్గం పై కన్నేయడంతో బీఆర్ఎస్ వర్సెస్ సీపీఎం పార్టీగా మారింది. సీపీఎం పార్టీ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయదలుచుకున్న సీట్లలో పాలేరు ప్రథమంగా ఉందని, పాలేరుటిక్కెట్ ను కచ్చితంగా అడుగుతున్నామని తమ్మినేని వీరభద్రం చెప్పడంతో అవాక్కైయిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కలిసి పనిచేద్దాం అని చెప్పిన 24గంటలు గడవక ముందే మాటమార్చి సీపీఎం పార్టీ తీవ్ర ఆరోపనలు చేశారు. అసలు కమ్యూనిస్టులకు ప్రజలు ఓట్లే పరిస్థితి ఉందా..? అంటూ కమ్యూనిస్టు పార్టీల భవిష్యత్ పై నీళ్లు చల్లారు. ఒక వైపు సీఎం కేసీఆర్ సీపీఎం, సీపీఐ పార్టీలను కలుపుకుని వెళ్తుండటంతో పాటు కమ్యూనిస్టుల వల్ల బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని చెబుతుంటే, మరో వైపు కందాళ ఉపేందర్ రెడ్డి కమ్యూనిస్టులకు ప్రజలు ఓట్లేస్తారా..? అంటూ గాలితీసేసే ప్రయత్నం చేయడం పట్ల పాలేరు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారిగా అవాక్కైయ్యారు. ముఖ్యంగా సీపీఎం పార్టీ నాయకులు కందాళ ఉపేందర్ రెడ్డి వ్యాఖ్యలకు ఏం చేయాలో అర్థం కాలేకపోయింది.

## కందాళ వ్యాఖ్యలను ఖండించిన సీపీఎం పార్టీ నాయకులు

కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని, వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉందా..? అంటూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేయడంతో సీపీఎం పార్టీ నాయకులు కందాళ మాటలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అలా మాట్లాడతారని మేము అసలు ఊహించలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రకటించారు. కందాళ ఉపేందర్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని, సీపీఎం పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు లేకపోతే ఏ పార్టీ కూడా గెలిచే అవకాశం లేదన్నారు. కందాళ ఉపేందర్ రెడ్డి కూడా కమ్యూనిస్టు పార్టీల సపోర్ట్ తోనే గెలిచిన విషయాన్ని మర్చిపోయినట్లు ఉన్నారని ఆరోపించారు.

# కూసుమంచిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా.

(కూసుమంచి-విజయంన్యూస్):

రాహుల్ గాంధీ అనర్హత నిర్ణయాన్ని నిరసిస్తూ.. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ హాఫీజుద్దిన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎండీ హాఫీజుద్దిన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనర్హత ప్రకటించిన మార్చి 24న చీకటి రోజని అన్నారు. అతిపెద్ద ఈ ప్రజాస్వామ్య దేశంలో జాతీయ పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన వ్యక్తిపై కుట్రలు తగదని, మేమంతా ఆయన వెంటే ఉంటామని చెప్పారు. అవసరమైతే పదవులకు రాజీనామాకైనా సిద్ధంగా ఉన్నామని, దేశం కోసం ఆయన తండ్రి, నాయనమ్మ ప్రాణాలు విడిచారని, దేశం ఒక్క తాటిపై ఉండాలని నిరంతరం ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా పాదయాత్ర చేశారు. 3,500 కిలోమీటర్లు నడిచారని, మైనస్ డిగ్రీల చలిలో కూడా టీషర్ట్ పైనే జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శరత్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, చెన్ను వెంకట రమణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకం మైసయ్య, బొల్లికొండ శ్రీనివాస్, బొంగా నాయక్, మాదవ్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, గోళ్ళపుడి వీరన్న,ఎస్ కె. మీరా, లచ్చునాయక్, వడ్తియా కుమార్, భూపాల్ రెడ్డి, బానోతు రమేష్, సైదా నాయక్, వీరాస్వామి,దామళ్ళ కోటి, జగన్ తదితరులు హాజరైయ్యారు.



# జర్నలిస్టు పాశంకు డాక్టర్ కరీమ్ చేయూత

**టీయుడబ్ల్యూజే టీజేఎఫ్ నేతల సమక్షంలో నిత్యావసర వస్తువుల కిట్ అందజేత..**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, మంచానికి పరిమితమయ్యారు ప్రముఖ వార్త జర్నలిస్ట్ పాశం వెంకటేశ్వర్లు. వైద్యసేవల్లో భాగంగా తన ఇంటిలోని విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఖమ్మంలోని చందమామ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న జర్నలిస్ట్ పాశం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదుకునేందుకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ అభయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ సీఈవో డాక్టర్ కరీమ్ పెద్ద మనసు చాటుకున్నారు. ఖమ్మం జిల్లా టియూడబ్ల్యూజే టిజేఎఫ్ నేతల సమక్షంలో జర్నలిస్టు పాశంకు రంజాన్ మాసంలో భాగంగా అల్లాహ్ పేరుతో కిట్ ను అందజేశారు. తన వంతుసహాయ సహకారాలలో భాగంగా 25 కేజీల రైస్ బ్యాగ్ తో పాటూ నెలకు సరిపడా నిత్యావసరవస్తువులు అందించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి జానిపాషా, యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టేంజు ఖమ్మం నగర అద్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, నాయకులు సాయి పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

# సీఎం భద్రాచలం వచ్చాడా..?



(భద్రాచలం-విజయం న్యూస్):

మైకు తీసుకుంటే ప్రజలను మభ్య పెట్టడంలో ఈ ముఖ్యమంత్రి దిట్ట... మాటలకే పరిమితం తప్ప... చేతలు అనేవి ఈ సీఎంలో లేవు. తెలంగాణ బిడ్డలను అసత్యలతో భ్రష్టు పట్టిస్తున్నారనేది నగ్న సత్యం. భద్రాచల పుణ్యక్షేత్రానికి వంద కోట్ల రూపాయల నిధులు ఇస్తానన్న మాట అటు ఉంచితే గడిచిన ఎనిమిదిన్నరేళ్ళలో వంద రూపాయలు కూడా హుండీలో వేసిన పాపాన పోలేదు. జెండా ఏదైనా ఎజెండా మాత్రం రాబోయే ఎన్నికల్లో సీఎం కేసిఆర్ ను గద్దె దించటమే తమ ఎజెండా అంటూ తెలంగాణ ప్రభుత్వంపై ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఆత్మీయ సమ్మేళనంలో నిప్పులు చెరిగారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం జరిగిన సమ్మేళనానికి మాజీ ఎంపీ పొంగులేటి ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ ఆరు దశాబ్దాలు గా పోరాడి సంపాదించుకున్న రాష్ట్రం ఇప్పుడు సీఎం కేసిఆర్ వల్ల దగా పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. భద్రాచల నియోజకవర్గానికి వరద ముప్పు సమయంలో వేయికోట్ల రూపాయలు నిధులు ఇస్తానని ప్రకటించి



ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. టీఎస్పీఎస్ఈ పేపర్ లీకేజీలో తెలంగాణ ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని ఆరోపించారు. ఈ తప్పిదానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహిస్తూ పరీక్ష రాసిన ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీళ్ళు, నిధులు, నియమాకాలన్ని కల్వకుంట్ల కుటుంబానికే చెందుతున్నాయి తప్పా అర్హులు అయిన ఏ ఒక్కరికి న్యాయం చేకూరలేదన్నారు. నియమాకాలకోసం పోరాడి సంపాదించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పుడు ఉద్యోగాలు లేక యువత దగా పడుతుందని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఉద్దరించలేని ఈ సీఎం దేశాన్ని ఉద్దరిస్తాడట... అంటు ఎద్దేవా చేశారు. ఏళ్ళు గడుస్తున్న పోడు భూముల రైతుల సమస్యలకు పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఒక్క పోడు భూమి పట్టాదారునికి కూడా పట్టా ఇచ్చిన దాఖలా లేదన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం సిట్ కి కాకుండా సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జీచే దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అతి త్వరలోనే తన జెండా ఎజెండాను ప్రకటిస్తానని జెండా ఏదైనా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడో సారి అధికారంలోకి రానివ్వకుండా ఇంటికి సాగనంపడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావ్ బరిలో ఉంటారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మీ నియోజకవర్గ ప్రజలందరి దీవెనలతో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయం అంటూ పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.



## మధిరలో విస్తృతంగా పర్యటించిన మంత్రి పువ్వాడ..

### ట్యాంక్ బండ్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభం..పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

(మధిర/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మధిర నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. మధిర పట్టణంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి బీఆర్ఎస్ శ్రేణులు భారీ మోటార్ సైకిల్ ద్వారా స్వాగతం పలికి పట్టణంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. మధిర కేంద్రంలో రూ.5.70 కోట్లతో నూతనంగా అంబారుపేట ట్యాంక్ బండ్, చిన్న పిల్లల ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, ఓపెన్ జిమ్, స్టీల్ కాంపౌండ్ తదితర పనులను ప్రారంభించారు. అనంతరం టూరిజం శాఖ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన స్పీడ్ బోట్ ను ప్రారంభించారు. పట్టణంలోని వర్తక సంఘం రోడ్ నందు రూ.4.50 కోట్ల తో నూతనంగా నిర్మించిన వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. తెలంగాణ తల్లి సెంటర్ నూతనంగా నిర్మించనున్న నూతన మున్సిపల్ భవనం, అంబేద్కర్ భవనం (ఆడిటోరియం), డంపింగ్ యార్డ్, వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో రాయపట్టణం సెంటర్ చేపట్టనున్న ప్రధన రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు, సీసీ రోడ్స్, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతం, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, మున్సిపల్ చైర్మన్ మొండితొక లత, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, టీపీవో రమేష్, నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# పంచాయతీల అభివృద్ధిలో నెంబర్ తెలంగాణే



(మొదటిపేజీ తరువాయి..)

పొందిన గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు జరిగిన అభినందన, సత్కార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత 9 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెంది, రూపురేఖలు మారినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానికి మ్యాచింగ్ గ్రాంట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు విడుదల చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎస్డీఎఫ్ క్రింద ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల చొప్పున బీరు. 58.90 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 కోట్ల చొప్పున నిధులు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. మంజూరు నిధులతో గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం క్రింద ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్యాంకర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికల నిర్మాణాలు చేసుకున్నట్లు ఆయన అన్నారు. పల్లె ప్రగతి అమలులో జిల్లా టాప్ 3లో ఉన్నట్లు, గ్రామాలు బాగున్నాయని, అందుకే వ్యాధులు తగ్గుముఖం పెట్టినట్లు మంత్రి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే మన రాష్ట్రం, మన జిల్లాకే అవార్డులు వచ్చాయన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో మన జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అవార్డులు రాని వారు, వచ్చిన వారి నుండి స్ఫూర్తి పొంది ఇంకా మెరుగ్గా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ఇప్పుడు గ్రామాలు చాలా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సిబ్బందికి వేతనాలకు కష్టంగా ఉండేదని, ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్, ట్యా%శీ%కర్, అన్ని మౌళిక సదుపాయాలతో పరిపుష్టంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ పల్లెలు గర్వించే విధంగా అభివృద్ధి చెందాయని, అవార్డులు రానివారు స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని, ఇంకా బాగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు చేసిన అత్యుత్తమ పనిని గుర్తించడానికి, పనిని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లల స్నేహపూర్వక గ్రామం, నీరు సరిపడా గల గ్రామం, స్వచ్ఛమైన పచ్చని గ్రామం, స్వయం సమృద్ధిగా మౌళిక సదుపాయాలు గల గ్రామం, సామాజికంగా సురక్షితమైన న్యాయమైన గ్రామం, సుపరిపాలన తో కూడిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర తొమ్మిది విభాగాల్లో మెరుగ్గా ఉన్న గ్రామాలను ఎంపిక చేసి, అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణ గ్రామాలు





భారత దేశానికి రోల్ మోడళ్లుగా ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. సర్పంచులు గ్రామాభివృద్ధికి చాలా కృషి చేయాలన్నారు. గతం కంటే గ్రామాల్లో చైతన్యం పెరిగిందని, పల్లె ప్రగతితో చాలా మార్పు వచ్చిందని ఆయన అన్నారు. అవార్డు రానివారు, వచ్చిన వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు లో మెరుగ్గా రాణించాలని అన్నారు. 9 విభాగాల్లో జిల్లాకు చెందిన గ్రామ పంచాయతీలు నెంబర్ 1 స్థానంలో నిలవాలన్నారు.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గతంలో సర్పంచులు ప్రజలతో ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు సర్పంచులు పొగడబడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు తదితర అన్ని సదుపాయాల కల్పన జరిగిందని అన్నారు. ప్రజల సహకారం తో గ్రామాలు ప్లాస్టిక్ ఫ్రీ గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను అభినందించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని మీకు మిత్రుడా? శత్రువా?

**బీజేపీని ప్రశ్నించిన మంత్రి పువ్వాడ అజయ్**

**రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయటం దుర్మార్గం**

**ఖమ్మంతో పాటు మధిర ను అభివృద్ధి చేస్తున్నాం**

**ముఖ్యమంత్రి ఇచ్చిన 30 కోట్లతో మధిర మరింత అభివృద్ధి**

**కెసిఆర్ పై విమర్శలు చేసిన వారిని ఇంటికి పంపుతాం**

**మధిరలో ముమ్మరంగా పర్యటించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**(మధిర/ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

బీజేపీ పార్టీకి అదాని మిత్రుడా..? శత్రువా..? చెప్పాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబంలో జన్మించిన రాహుల్ గాంధీని పార్లమెంట్ వెల్ లోకి రాకుండా బీజేపీ దొంగ రాజకీయాలకు నాంధిపలుకుతూ ఆయన పై అనర్హత వేటు వేయడం దుర్మార్గమన్నారు. మధిర నియోజకవర్గంలోని జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి పలు అభివద్ధి కార్యక్రమాల్లో హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నుండి వచ్చిన కమల్ రాజ్ ఆవేశ పూర్వకంగా, ఆలోచనతో మాట్లాడారని, కమల్ రాజు ఎవరో సర్టిఫికెట్ అవసరం లేదు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడో ఇచ్చిందని తెలిపారు. మధిర ఎంతో అద్భుతంగా అభివృద్ధి సాధించిందని, మధిర చెరువును వెలుగుల ట్యాంక్ బండగా మార్చామని అన్నారు. మూడు రోజుల్లోనే పంట దెబ్బతిన్న రైతులకు ఆర్థిక సహాయం అందజేశామని, ఇలా గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదన్నారు. పంట నష్టపరిహారం అందించిన ఘతన సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఖమ్మంతో పాటు మధిర ను అభివృద్ధి చేస్తున్నామని, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఎంతో మంచిగా కట్టామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన రూ.30 కోట్లతో మధిర మరింత అభివృద్ధి చేస్తామని, మున్సిపల్ నూతన కార్యాలయానికి అంబేద్కర్ ఆడిటోరియం కోసం నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి వైపు ఉన్న బిఆర్ఎస్ నీ వామపక్షాల మద్దతు పదికి పది స్థానాలను గెలుపొందుతామని, కెసిఆర్ దయతో అభివృద్ధి సాధించిన వ్యక్తులు కేసీఆర్ని విమర్శిస్తున్నారని అన్నారు. పార్టీలో ఉండి పార్టీ అభ్యర్థులను ఓడించిన చరిత్ర ఖమ్మం జిల్లాలో ఉందన్నారు. కెసిఆర్ పై విమర్శలు చేసిన వారిని ఇంటికి పంపుతూనే ఉన్నామని, రాబోయే రోజుల్లో కూడా అదే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రశ్న పత్రంలో లీకేజీలో కేసీఆర్, కేటీఆర్ కు సంబంధం లేదని స్పష్టం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అనేక కుంభకోణాలు జరుగుతున్నాయని అన్నారు. ఆదాని మీకు మిత్రుడా? శత్రువా? చెప్పాలని నేరుగా ప్రశ్నించారు. దేశంలో ప్రజలకు చెందిన వనరులను అదాని కంపెనీలకు దారాదత్వం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రతిపక్ష నాయకులపై ఐటీ, ఈడి, అధికారులను పంపుతున్నారని, రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయటం దుర్మార్గమన్నారు.

# టేకుచెట్ల అక్రమ రవాణా..!

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ కనుసన్నల్లో దందా..?**

**- అడ్డొచ్చిన గ్రామస్తులపై బెదిరింపులు, దాడులు**

**- నాకు వారి నుండి ప్రాణహాని ఉంది**

**- విలేకరుల సమావేశంలో బాధితుడు గాడికొయ్య హనుమంతరావు ఆవేదన**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



బోనకల్, మధిర పరిధిలో బండి లక్ష్మణ్ అనే కట్టెల వ్యాపారి టేకుచెట్ల అక్రమ రవాణా చేస్తూ అడ్డొచ్చిన గ్రామస్తులు ఫిర్యాదుదారులపై బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని, వారి నుండి ప్రాణహాని ఉందని గాడికొయ్య హనుమంతరావు ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు హనుమంతరావు మాట్లాడుతూ.. కట్టెల వ్యాపారి బండి లక్ష్మణ్ నేను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణకు దగ్గర వాణ్ణని చెబుతూ యధేచ్చగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. ఒక సర్వే నంబర్లో టేకుచెట్లు పెంపకానికి పర్మిషన్ తీసుకొని వేలల్లో చెట్లు నరకడం, అక్రమంగా రవాణా చేస్తుండడంతో కనిపెట్టిన గ్రామస్థులు అటవీ అధికారులకు తెలియజేశారని పేర్కొన్నారు. దీంతో సీతానగరంలో అక్రమంగా నరికి, రవాణాకు సిద్ధమైన టేకు మొద్దులను, లారీతో సహా అధికారులు పట్టుకున్నారన్నారని ఆరోపించారు. సరుకుతో సహా లారీని పట్టుకోవడంతో వ్యాపారి లక్ష్మణ్ అధికారులను ప్రలోభపెట్టి కేసు కాకుండా అడ్డుకుని రాత్రివేళ లారీలో సగం సరుకు దించి లారీని బయటకు తరలించారని ఆరోపించారు. మిగిలిన సరుకును ఎత్తకుండా నేను, గ్రామస్థులు అడ్డుకొని ఫారెస్టు అధికారులకు ఫోన్ చేయడంతో విషయం తెలుసుకున్న లక్ష్మణ్ తన మనుషులతో వెంబడించారని, మేం గల్లా సత్యనారాయణ మనుషులమని, ఎప్పటికైనా నిన్ను చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గలసత్యనారాయణ, అతని బినామీ వ్యాపారులు చేస్తున్న అక్రమ వ్యాపారాలను అడ్డుకుంటున్నందుకు నన్ను గత కొన్నేళ్లుగా వేధిస్తూ, మానసికంగా హింగిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా ఒకసారి ఇలాగే నా పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడితే పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేస్తే మా బంధువులు ఆసుపత్రిలో చేర్చి కాపాడారన్నారు. బండి లక్ష్మణ్ చేస్తున్న అవినీతి, అక్రమ వ్యాపారానికి అటవీశాఖ అధికారులు కూడా కొమ్ముకాస్తున్నట్టు ఆరోపించాడు. పర్మిట్ లేని జీరో కర్రకు కూడా అఫీషియల్ హేమరింగ్ చేసి పర్మిట్ ఇచ్చి పంపడం చూస్తుంటే అధికారుల పాత్ర పైన కూడా అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, కట్టెల వ్యాపారి బండి లక్ష్మణ్ లు నాతో పాటు నా మిత్రుల మీద కూడా దుష్ప్రచారం చేసి, కేసులు పెడుతున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీరి వల్ల నాకు ప్రాణహాని ఉందని, అక్రమ వ్యాపారుల వల్ల ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించడం, యువకులను బెదిరించడం, గూండాలతో భ్రాంతులకు గురిచేసి గ్రామాల్లో ఒక ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమ వ్యాపారాలను అరికట్టి, బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో యర్రగాని నాగరాజు, షేక్ జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం అనర్హత వేటు వేస్తూ పార్లమంట్ కార్యదర్శి లేఖ విడుదల చేయడంతో అందుకు నిరసనగా ఏఐసీసీ, పీసీసీ, సీఎల్పీ పిలుపులో భాగంగా ఖమ్మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 13 న మోడీలను ఉద్దేశించి కర్నాటక కోలార్ లో రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ ప్రభుత్వం రాహుల్ ను తొలగించాలనే ఏకైక సాకుతో 2019 ఏప్రిల్ లో బీజేపీ ఎమ్మెల్యే పూర్నేష్ మోడి సూరత్ కోర్టులో పరువు నష్టం దావా వేయించిందన్నారు. విచారణ స్వీకరించిన సూరత్ కోర్టు జడ్జి దవే 2021 లో రాహుల్ గాంధిని పిలిచి వివరణ కోరిన జడ్జి దవే, 2022 లో మరో సారి రాహుల్ గాంధిని పిలిపించాలని జడ్జిని కోరిన పిటిషనర్ పూర్నేష్ మోడి, పిటిషనర్ కు జడ్జి చివాట్లు...పదే పదే రాహుల్ గాంధిని పిలించడం అంటే వేదింపుల కిందకే వస్తుందని హెచ్చరికలు చేశారని తెలిపారు. దీంతో వెనక్కు తగ్గిన పిటిషనర్, సూరత్ కోర్టులో తన పిటిషన్ పై విచారణ నిలుపు దల చేయాలని హైకోర్టును ఆశ్రయించారని అన్నారు. సూరత్ కోర్టు విచారణపై హైకోర్టు స్టే..ఏడాది పాటు పెండింగ్ లోనే ఉన్న ఈ కేసుపై , 2023 లో రాహుల్ కేసు విచారిస్తున్న జడ్జి దవే కు బీజేపీ ప్రభుత్వం స్థాన చలనం చేసిందన్నారు. వెను వెంటనే హైకోర్టుకు వెల్లిన పిటిషనర్ పూర్నేష్ మోడి, సూరత్ కోర్టు కేసు విచారణ నిలుపు దలను ఎత్తేయాలని ఫిబ్రవరి 16, 2023 న హైకోర్టును కోరిన పూర్నేష్ మోడి, అందుకు అనుగుణంగా సూరత్ కోర్టులో ఏడాది తర్వాత విచారణ తిరిగి ప్రారంభమైందన్నారు. ఫిబ్రవరి 27, 2023న విచారణ, 23మార్చ్, 2023 న తీర్పు రెండేళ్లు జైలు శిక్ష విధించడంతో పాటు 24గంటల గడవక ముందే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం బీజేపీ పక్కా ప్లాన్ దాగి ఉందన్నారు. న్యాయవ్యవస్థలో కూడా పార్టీలు, ప్రభుత్వాలు ప్రమేయం కల్పించుకుని వ్యక్తిగత టార్గెట్లు చేస్తే భవిష్యత్లో రాజకీయాలు పతనావస్థకు దారితీస్తాయని ఆరోపించారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు లేకుండా దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని, రాహుల్ గాంధీకి సంపూర్ణంగా మద్దతు చెబుతామని హామినిచ్చారు. దైర్యంగా ఉండాలని, రాబోయేది మన రాజ్యమేనని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు ఎండీ.జావిద్, కార్పోరేటర్లు మల్లీడు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, హుస్సేన్, వీరారెడ్డి, ఏలూరి రవి తదితరలు హాజరైయ్యారు.

# సిఆర్పిఎఫ్, అశ్వాపురం పోలీస్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు

## ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడి కేంద్రాలకు క్రీడా సామాగ్రి పంపిణీ




అశ్వాపురం, మార్చి 25. (విజయం న్యూస్)

భద్రాచలం 141 బెటాలియన్, అశ్వాపురం పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధార్ మాట్లాడుతూ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వాటిని ప్రారంభ దశలోనే నివారించాలని, విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న యువత చదువుతో పాటు క్రీడలపైన ఆసక్తి కనబరుస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని, సంఘవిద్రోహక చర్యలకు పాల్పడే వారికి ఆశ్రయం కల్పించకుండా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. మండలంలో 3సార్లు క్యాంపులు నిర్వహించడానికి ఎంతగానో సహాయ సహకారాలు అందించిన సీఐ చెన్నూరి శ్రీనివాస్, ఎస్సైలు సముద్రాల జితేందర్, సురేష్ లను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో 141 బెటాలియన్ సెకండ్ కమాండెడ్ కమల్ వీర్ యాదవ్, అసిస్టెంట్ కమాండెడ్ హేమంత్ కుమార్ శర్మ, రాజ్ కుమార్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కల్పన, సిఐ చెన్నూరు శ్రీనివాస్, ఎస్ఐ సురేష్, సర్పంచ్ మడకం సాదు, ఎంపీటీసీ తాటి పూజిత, మాజీ ఎంపీటీసీ బొర్ర శ్రీను, కొంద్రు రాజు సిఆర్పిఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**అశ్వాపురం, మార్చి 25, (విజయం న్యూస్)**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై సస్పెన్షన్ వేటు వేయడం దుర్మార్గమని, ఆదానికి దేశ సంపదను దోచిపెడుతున్న తీరుని ఎండ కడుతున్నటువంటి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులపై కక్షపూర్వకంగా వ్యవహరిస్తున్నది అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అహంకారపూరితంగా చట్టాలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నాయకులను జేబు సంస్థలతో భయపెడుతూ వారు ఇష్టానుసారంగా పరిపాలిస్తున్న వారి తీరుని ప్రజలు గమనిస్తున్నారని. 2024 సాధారణ ఎన్నికల్లో బిజెపిని చిత్తు చిత్తు గా ఓడించి ఇంటికి పంపించకపోతే దేశ ప్రతిష్ట మరింత మసకబారుతుందని, వర్గ మతబేదాలతో ప్రజలు కొట్టుకు చస్తారని గాదె కేశవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్ట సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు కొండబత్తుల ఉపేందర్, కాక రాములు, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, చెంచల రాము, బొల్లినేని సురేష్ ,సబ్కా వీరయ్య, రాసాల రామయ్య, ఎస్కే మోషిన్ ఊకే లక్ష్మీనారాయణ, కలేటి వీరయ్య, గడల చలపతిరావు, మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపాతానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**అశ్వాపురం మార్చి 25 (విజయం న్యూస్)**

అశ్వాపురం మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి తోట రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో పర్యటించి నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది .ఈ



పర్యటనలు తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు అశ్వాపురం మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ నిన్న శుక్రవారం రోజు సాయంత్రం వచ్చిన అకాల గాలి దుమారం వర్షానికి మామిడి తోట లో కాయలు పూర్తిగా రాలి నీలమట్టం అయ్యి పగిలిపోయి. దెబ్బతిన్న పరిస్థితి ఆరుగాలం కష్టపడి చేతికి అందిన మామిడికాయలు పూర్తిగా రాలి పగిలిపోయి అపారమైన నష్టాన్ని కలిగించాయి .కావున రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన విధంగా నష్టపరిహారం ఇవ్వాలని ఎగరాకి 50000 రూపాయలు నష్టం ఇవ్వాలని తెలంగాణ జన సమితి పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు సురుగంటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పాల శ్రీనివాస్ ,సాయి, రైతులు, సంజీవరెడ్డి ,వెంకటరెడ్డి ,సైదిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మంలో ఘోరప్రమాదం

**ఖమ్మం చర్చి కాంపౌండ్ ఫ్లైఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం**

**ముదిగొండ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన మోటర్ సైకిల్ రెలింగ్ ను ఢీకొట్టడంతో ఆ వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడిక్కడే చనిపోయారు. ఈ సంఘటన ఖమ్మం చర్చి కాంపౌండ్ ఫ్లైఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముదిగొండ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఒక మోటర్ సైకిల్ పై ఖమ్మం వస్తున్నారు. బైక్ పై మేడిపల్లి నుండి ఖమ్మం చర్చి కాంపౌండ్ కు వస్తుండగా, ఫ్లైఓవర్ మీద బైక్ అదుపుతప్పి రెలింగ్ ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. దీంతో పంగిళ్ళ ఉదయ్ కుమార్(21), పోతునూక శివ(21), పోలగాని రవీందర్(21) అక్కడిక్కటే చనిపోయారు. ముగ్గురు యువకులు చనిపోవడంతో చర్చికంపౌండ్ వద్ద విషాదం నెలకొంది. సంఘటన సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు సంఘటన వద్దకు చేరుకుని రోదించారు. కుటీంబుకుల రోధనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానరు. అలాగే ఖమ్మం జిల్లా వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొగ్గు లారీ.. ఈ ప్రమాదంలో సత్తుపల్లి కి చెందిన రంగా సుభాష్ 45, రోజా (40)మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# విచక్షణ రహితంగా మందులు వాడ వద్దు

## - డిఏఓ

**ఏన్కూరు, మార్చి 25 (విజయం న్యూస్)**

రైతులు పంటల పైన విచక్షణారహితంగా పురుగుమందులు వాడవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల కోరారు. శనివారం ఏన్కూరు మండలంలోని మూల పోచారం, రామ్ నగర్ తండా, తిమ్మారావుపేట, గ్రామాల్లో పంటలను పరిశీలించారు. పంట నమోదు, పర్యవేక్షణ, పంట నష్ట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. వరిలో అగ్గి తెగులు ఉన్నట్లు గుర్తించారు. దాని నివారణకు సూచనలు చేశారు. నత్రజని ఎరువులను తగు మోతాదులో వాడాలని సూచించారు. అధిక నత్రజని వాడటం వల్ల ఈ తెగులు ఉధృతి అవుతుందని అన్నారు. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న వరి పొలాలు నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబురావు, ఏవో నరసింహారావు, ఏఈఓ లు పాల్గొన్నారు.



# ఏన్కూరు ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు భేష్..

**ఏన్కూరు, మార్చి 25 (విజయం న్యూస్)**

ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు బాగా ఉన్నాయని కేంద్ర వైద్య బృందం క్వాలిటీ కంట్రోల్ అధికారిని రతి బాలచంద్రన్ ప్రశంసించారు. ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెండు రోజులు పరిశీలించిన అనంతరం శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ .. ప్రతి మూడేళ్లకు ఒకసారి పర్యటిస్తూ నాణ్యత లోపాలను వివరిస్తూ, సలహాలు సూచనలు చేస్తూ ఆస్పత్రుల అభివృద్ధికి కృషి చేస్తుంటామని అన్నారు. ఈ నెలలో ఖమ్మం జిల్లాలో సుమారు 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ సంధ్యపాప్ నిజా, టి ఉపేందర్ పిహెచ్సి వైద్యులు బి రాములు, అల్తాఫ్, సిహెచ్ఓ శివరాజు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందించిన బీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి

**అశ్వాపురం మార్చి 25 (విజయం న్యూస్)**



అశ్వాపురం మండలం మొండికుంట గ్రామ పంచాయతీ లో శుక్రవారం వచ్చినటువంటి అకాల వర్షానికి గాలి దుమారానికి నేలకూలినటువంటి వర్సశివశంకర్ కుటుంబాన్ని పరామర్శించి ఇంటి పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం 3,000 మూడు వేల రూపాయలు అందించిన సర్పంచ్ మర్రి మల్లారెడ్డి. అలాగే బాధిత కుటుంబానికి గ్రామపంచాయతీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని తప్పకుండా వీరి సమస్యను ప్రభుత్వం దృష్టికి మరియు గౌరవ శాసనసభ్యులు రేగా కాంతారావు దృష్టికి తీసుకుని వెళ్లి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేపిస్తామని తెలియజేసినారు. మీకు మీ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తోడు ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్, బోల్లి బుజ్జయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాస్ లీడర్ 'జెకె'

- జెకెని ఇంటిపేరుగా మార్చుకున్న శ్రీను
- ఇల్లెందు 5 వార్డుల లో గట్టి పట్టు ఉన్న నాయకుడు
- పరదేశి బస్తీ వాసులకు అత్యంత సన్నిహితుడు
- రానున్న ఎన్నికలలో కీలకం కానున్న జీకే శీను

(ఇల్లెందు-విజయం న్యూస్)

అవసరం వచ్చిందంటే సహాయపడే వ్యక్తి.. ఆపదలో ఉంటే జాలి చూపించే గుణం నిరుపేదలకు తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నాడు జెకెను ఇంటిపేరుగా మార్చుకొని ప్రజల్లో తనదైన ముద్ర సంపాదించుకున్నాడు. ఇల్లెందు లోని 11, 12, 13, 14, 15 వార్డులలో ప్రజాదరణ పొందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 11వ వార్డు కౌన్సిలర్ జె కే శ్రీను ఆయన రాజకీయ నేపథ్యంపై విజయం ప్రతినిధి ప్రత్యేక కథనం...

ప్రస్తుతం 11 వ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీను గతంలో పదో వార్డు నుంచి తన సతీమణి కౌన్సిలర్ గా పని చేశారు ప్రస్తుతం ఆయన 11వ వార్డు కౌన్సిలర్ గా కొనసాగుతున్నాడు .పరదేశి బస్తీలన్నీ ఆయనంటే గౌరవం. అందరికీ సుపరిచితుడు .సమస్య వచ్చిందంటే పరిష్కరించే దాకా వదిలిపెట్టడు. ఘర్షణలు చోటు చేసుకున్నాయంటే పరదేశి బస్తీలలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ 5 వార్డు ల ప్రజలకు చేరువయ్యారు. లాక్ డౌన్ లో చాలామందికి సహాయం చేయడమే కాకుండా ఆర్థిక సాయంతో ఊపిరి పోశాడు..



## రాజకీయ నేపథ్యం:

జెకె శ్రీను రాజకీయ నేపథ్యం తెలుగుదేశం పార్టీ నుండి మొదలైంది 2000 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీలో ఇల్లందు నియోజకవర్గంలో కీలకపాత్ర పోషిస్తూ వచ్చారు .తెలుగుదేశం పార్టీలో ప్రముఖులంతా ఆయనకు సుపరిచితులే. అయినప్పటికీ నామా నాగేశ్వరరావు కు అత్యంత సన్నిహితుడుగా ముద్ర సంపాదించుకున్నాడు. ఆయన ఎప్పుడు ఇల్లందుకు వచ్చిన జెకె శ్రీను లేనిదే ఏ కార్యక్రమం తలపెట్టడు. ఆయనకు అత్యంత సన్నిహితుడుగా 10 సంవత్సరాల నుంచి ముందుకు సాగుతున్నాడు.తెలుగుదేశం పార్టీ నుండి మొదలైన ఆయన ప్రస్థానం ప్రస్తుతం బి ఆర్ ఎస్ లో కొనసాగుతున్నాడు. 11వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలకు సేవ చేస్తూ మిగతా వార్డులను కూడా సమయాతం చేస్తున్నాడు..

## ఆయనపై వివిధ పార్టీల నాయకులు ఫోకస్

జెకె శ్రీనుపై వివిధ పార్టీల నాయకులు సాధారణ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పలువురు ఆయనపై గురిపెట్టారు అయినప్పటికీ బీఆర్ఎస్ లోనే కొనసాగుతానని స్పష్టం చేశాడు. ఎంతమంది నాయకులు ఆఫర్ ఇచ్చిన బి ఆర్ ఎస్ తన పార్టీ అని స్పష్టం చేశారు .ఇప్పటికీ ఆయన టచ్లో ఉన్న లెక్కచేయడం లేదు. ప్రజాదరణ ఉన్న వ్యక్తులను నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు గురిపెట్టిన విషయం అందరికి తెలిసిందే. ఆయనప్పటికీ జీకే శ్రీను మాత్రం పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటారని తెలిపారు పార్టీ ఆదేశాలు కట్టుబడి ఉంటానని తెలిపాడు. అయినప్పటికీ పలు పార్టీలు ఆయనపై ఫోకస్ పెట్టి

## స్నేహ శీలి

జెకె శ్రీను పైకి గంభీరంగా కనిపించిన అందరితో సన్నిహితంగా ఉంటాడు. చిన్న మనసుతో అందరికీ ఆప్యాయంగా దగ్గరవుతుంటాడు .ఆకారానికి చూస్తే అబ్బో అనుకుంటారు తప్ప ఆయన మనసుని చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. చాలామందిని చదువుల ప్రోత్సహిస్తున్నాడు. తనకున్న దాంట్లో నిరుపేదలకు ఏదైనా సమస్య వచ్చిందంటే తన వంతు సహాయాన్ని అందిస్తుంటాడు. అలాంటి వ్యక్తిని ఐదు వార్డులలో ప్రజలంతా సొంత మనిషిలాగ చూస్తుంటారు.

ఉన్నాయి . రా బో యే ఎన్నికల్లో జె కే శ్రీను నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి. ఎందుకంటే ఆయనపై ఐదు వార్డుల ప్రజలు పెద్ద మొత్తంలో ఆధారపడి ఉన్నారు .యావత్ ఇల్లందు ప్రజానీకం ఆయన నిర్ణయం ఆసక్తిగా ఎదురుచూస్తుంది.



---

# జాతీయ ఉత్తమ పంచాయతీలుగా కూసుమంచి, పాలేరు

**హెల్త్ లో కూసుమంచి, పారిశుధ్యంలో పాలేరుకు జాతీయ స్థాయి అవార్డులు సన్మానించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

(కూసుమంచి-విజయం న్యూస్)

దేశవ్యాప్తంగా కొన్ని పంచాయతీలను ఎంపిక చేసి ప్రత్యేక అవార్డులను మంజూరు చేయగా, ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం పరిధిలోగల కూసుమంచి, పాలేరు పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయి అవార్డులను ప్రకటించింది. కూసుమంచి గ్రామానికి హెల్త్ విషయంలో జాతీయ అవార్డు రాగా, పాలేరు గ్రామానికి పరిసరాల పరిశుభ్రత విషయంలో ఉత్తమ పంచాయతీలుగా కేంద్రప్రభుత్వం ఎంపిక చేసింది. జాతీయ స్థాయిలో గ్రామపంచాయతీగా ఎంపికైన సందర్భంగా




శనివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతులమీదగా గ్రామపంచాయతీ సర్పంచ్ యడవల్లి మంగమ్మ, చెన్నా మోహన్ కు, గ్రామ కార్యదర్శి నరేష్ కు ఉత్తమ జాతీయ గ్రామ పంచాయితీ అవార్డును, ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. అనంతరం ఇరువురికి రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇద్దరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందనలతో ముంచెత్తారు.. సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువ ఎత్తింది. ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నా మోహన్ మాట్లాడుతూ పంచాయతీ అభివద్ది కోసం నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో కూడా మరింతగా పంచాయతీ అభివద్ధి కోసం తనవంతు ప్రయత్నం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, డి సి సి బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, పలువురు పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.




# కందాళ తీరు మార్చుకో

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి తన తీరు మార్చుకోవాలని తన పదవి కాంక్ష కోసం పార్టీని సైతం తప్పుదారి పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. పూటకొక మాట మాట్లాడే ఉపేందర్రెడ్డికి కమ్యూనిస్టులను విమర్శించే అర్హత లేదన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఓట్లతో గెలిచి కమ్యూనిస్టులకు ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయాయని వ్యాఖ్యానించడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన సామెతను గుర్తుకు తీసుకు వస్తుందన్నారు. కమ్యూనిస్టుల పట్ల ఆయన వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదని గతంలో పలుమార్లు ఇదే వైఖరిని అవలంభించారని ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ముప్పును గ్రహించి విశాల ప్రతిపాదికన లౌకిక శక్తులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలు ప్రయాణం చేయాలని భావిస్తున్నాయని ఇటువంటి తరుణంలో మతోన్మాద వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కందాళ వ్యాఖ్యలు విఘాతం కలిగిస్తున్నాయన్నారు. మునుగోడు ఫలితం తర్వాత రాష్ట్ర ప్రజల ఆలోచనలకు భిన్నంగా కందాళ వ్యాఖ్యానిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. ఇక ముందు కమ్యూనిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రసాద్ హెచ్చరించారు. ఇప్పటికైనా కమ్యూనిస్టులకు ఓట్లు వేయరన్న మాటలను ఉపసంహరించుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.